# అంబేద్కర్‌ను అవహేళన చేస్తే సహించేది లేదు

- అమిత్ షా పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం, డిసెంబర్24(కెరటం ప్రతినిధి)

అంబేద్కర్‌ను అవహేళన చేస్తే సహించేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ ఫోటోలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. బిజెపి మనువాద భావజాలం అమిత్ షా మాటల ద్వారా బయటపడిందని,అంబేద్కర్ పట్ల బిజెపి వైఖరిలో ఎలాంటి మార్పురాలేదని ఆక్షేపించారు. అంబేద్కర్ ను బిజెపి మాతృ సంస్థలు ఆర్ఎస్ఎస్, జనసంఘ్ లు వ్యతిరేకించాయని రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంలో అంబేద్కర్ ను తప్పుపట్టాయని దుయ్యబట్టారు.

అంబేద్కర్ భావజాలం దేశంలో బలంగా ఉండటం వల్లే బిజెపి తన సొంత ప్రణాళికలు అమలు చేయడానికి జంకుతోందని మనువాదులకు అంబేద్కర్ సహజంగానే నచ్చరని అమిత్ షా వ్యాఖ్యలు దాన్ని మరోసారి నిరూపించాయని విమర్శించారు.బిజెపి ఎప్పుడూ అంబేద్కర్ రాజ్యాంగానికి,ఆయన సిద్ధాంతాలకు వ్యతిరేకమని, మొత్తానికి బిజెపి ముసుగు తొలగిందని భారత రాజ్యాంగం ద్వారా రాష్ట్రపతి భాధ్యతలు నిర్వహిస్తున్న రాష్ట్రపతి వెంటనే స్పందించి అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎవరైనా అంబేద్కర్ ను కానీ భారత రాజ్యాంగాన్ని కానీ కించపరిచినట్లుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్, జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,శనగ వెంకటేశ్వర్లు, పాక వెంకటేశ్వర్లు, వినయ్, గుడివాడ రాజేందర్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పిల్లా పాపలతో సమ్మెలో పాల్గొన్న

# ఆశ్రమ పాఠశాల టీచర్స్



భద్రాచలం, డిసెంబర్24(కెరటం ప్రతినిధి)

న్యాయ పరమైన డిమాండ్ లను నెరవేర్చాలని గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సీ.ఆర్.టి) సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 5 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శివ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ లను వెంటనే మినిమం టైమ్ స్కేల్ మరియు ఉద్యోగ భద్రతను కల్పించాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించి ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం కృషి చెయ్యాలని డిమాండ్ చేశారు.

మహిళ సీఆర్టీ లకు వేతనంతో పాటు 180 రోజుల ప్రసూతి సెలవులను వర్తింప చేయాలని, ప్రమాదాల బారిన పడి ప్రణాళిక కోల్పో యిన సిఆర్టి లకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషి యా చెల్లించాలన్నారు. సీఆర్టీ లకు పిఎఫ్ సౌకర్యా న్ని కల్పించి 61 సంవత్సరాలు నిండిన సీఆర్టీ లకు 25 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలన్నారు. సీఆర్టీల అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాల్ని అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని, మహిళా సీఆర్టీ లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ అమలు చేసి, ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర టిపిటిఎఫ్ మాస పత్రిక సంపాదకులు మునిగడప రామాచారి, ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రమోహన్, టిడబ్ల్యూటియు రాష్ట్ర నాయకులు మోహన్లాల్, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర శివ నాయక్, రాష్ట్ర నాయకులు రూప్లా నాయక్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పసుపులేటి శ్రీను, రవికుమార్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్, వీరన్న, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం నాయక్, వీరన్న , హరిరం, రాందాస్ భావ్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**





కొత్తగూడెం, డిసెంబర్24(కెరటం ప్రతినిధి)

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరి సోదరులకు కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగ అని, క్రీస్తు బోధనలు నాడు,నేడు, ఎల్లప్పుడూ అనుసరణీయం,ఆచరణీయం అని వారు పేర్కొన్నారు. ప్రేమ, శాంతి,కరుణ,దయ, త్యాగానికి క్రిస్టియానిటీ ప్రతీక అని కొనియాడారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కూడా క్రిస్టియన్ సంస్థలు విద్యా, వైద్య రంగాలలో అందించిన, అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రజా రక్షకుడైన ఏసు ప్రభువు నమ్మిన వారి కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనుకాడలేదని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పాలనలో అన్ని కులాలు, మతాల వారిని సమదృష్టితో చూశారన్నారు. మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాలల్ని నెలకొల్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. లోక రక్షకుడైన ప్రభువు కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆకాంక్షించారు.

## సింగరేణి సంస్థ సీ అండ్ ఎండీతో కలిసి

# మొక్కలు నాటిన రాజశేఖర్



కొత్తగూడెం, డిసెంబర్24(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ నాయక్ ఐఆర్ఎస్‌తో కలిసి ప్రతి రోజు మొక్కలు నాటుతూ.. ప్రముఖులకు, అధికారులకు, రాజకీయ నాయకులకు ప్లాస్టిక్ బొకేల బదులు పచ్చని మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టి, 114వ మన్ కీ బాత్‌లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోధీ చే ప్రశంసలు, అభినందనలు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు, సింగరేణియన్ మొక్కల రాజశేఖర్ మంగళ వారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీ అండ్ ఎండీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, కనీసం ఇంటికి మూడు చెట్లు పెంచి వాటిని పరిరక్షించాలని, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి రోజూ మొక్కలు నాటుతున్న రాజశేఖర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం సాలెం రాజు, స్కూల్ హెచ్ఎం, స్కూల్ టీచర్స్ యంగ్ ఇండియన్ జేబీ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గౌస్ బాయ్, పెనగడప గ్రామ పంచాయతీ రాజ్ కార్యదర్శి ధరావత్ హనుమంతు, స్కూల్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వేముల భారతి



కొత్తగూడెం, డిసెంబర్24(కెరటం ప్రతినిధి)

యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకమని, అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోందని, క్రైస్తవ కుటుంబాలకు అశ్వారావుపేట మాజీ ఎంపిటిసి వేముల భారతి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పేద ధనిక తరతమ్యంలోకుండా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు చూపుని శాంతి, ప్రేమ మార్గాన్ని ఎంచుకొని సమాజంలో ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలిగితే సమాజంలో శాంతిని నెలకొల్పిన వారమవుతామని, ప్రజా స్వామ్య భారత దేశంలో ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని చాటాలని అశ్వారావుపేట మాజీ ఎంపిటిసి వేముల భారతి కోరారు.



## లెక్చరర్‌గా మారిన ఎంవీఐ వెంకటపుల్లయ్య

**ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీపై అవగాహన**

కొత్తగూడెం, డిసెంబర్24(కెరటం ప్రతినిధి)

వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు.. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరైన పత్రాలు ఉన్నాయా లేవా అని చెకింగ్‌లు చేస్తూ బిజీగా ఉండే భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు లెక్చరర్‌గా మారారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలం ప్రిన్సిపాల్ డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన రోడ్ సేఫ్టీ మీద అవగాహన సదస్సు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్యచే నిర్వహించారు. ఈ సందర్బంగా కాసేపు చాక్‌పీస్ పట్టి తాను గతంలో లెక్చరర్‌గా పనిచేసిన జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ.. విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా 18 సంవత్సరాల వయస్సు తర్వాతనే వాహనం నడుపుటకు అర్హత సాధిస్తారని, మత్తు పానయాలు సేవించి వాహనంలను నడప రాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, బ్రిడ్జిలు మీద ఎటువంటి సమయంలోనైనా ఓవర్టేక్ చేయకూడదని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, ఏఎస్ఐ సత్యనారాయణ, సీనియర్ అద్యాపకులు సంపత్ కుమార్, జయప్రసాద్, సర్వేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.